జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం





బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం, 21 మే-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


# డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు



- సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక
- ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి
- ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్
- పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సింఎం రేవంత్

**హైదరాబాద్, మే 20:** డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ...డిపోర్టమెంట్‌లో ఎస్ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటఅనాలిస్ ఆధారం గా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు మిగతా 3లో..

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ



- 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, మే 20:** ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా మిగతా 3లో..

## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ



- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 3లో..

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్,మే20 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

- కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా
- దిశానిర్దేశర చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, మే 20:** తీవ్రమైనవడగాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతాఅప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారు లు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపైప్రత్యేక శ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని మిగతా 3లో..

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బిఎం మినహాయింపు

- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం
- నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



**న్యూఢిల్లీ,మే 20 :** విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, మిగతా 3లో..

## నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు



- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్
- తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం

మిగతా 3లో..

## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి



- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ

**న్యూఢిల్లీ, మే 20 :** బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో మిగతా 3లో..

# ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక



- పేలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం

**న్యూఢిల్లీ,మే20 :** సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నా యని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10శాతం, అవుట్ పేషెంట్ విభాగంలో (క్షఖఆ)25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవ ంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఀాక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్‌చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రు లపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడై ంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రులయాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశిం చింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారి యాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం



### కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి

**జగిత్యాల,మే20 :** జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్, మే 20:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.

# ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు

### అధికారులను ఆదేశించిన కలెక్టర్



**నిర్మల్,మే20 :** నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలిం చాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇకపోతే నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా శ్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. . అందుబాటులో లేని రైతుల వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు.

# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే20 :** ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబంధించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు.ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ ౧÷బైర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

- ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండుగులు



**హైదరాబాద్, మే 20:** అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీ సులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

- సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు



**ఆదిలాబాద్,మే20:** గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్మకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకుకొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోద వుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజుల పాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం



**హైదరాబాద్,మే20 :** ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

### పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,మే20 :** భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమవేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

# మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

### వర్క్‌ఫ్రమ్ హోమ్ అంటూనే సడన్‌గా లేఆఫ్స్

**న్యూఢిల్లీ,మే20 :** ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలో ఉద్యోగ తొలగింపులు ప్రారంభమయ్యాయి. సంస్థ తొలుత తమ ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని చెప్పి.. సడన్‌గా లేఆఫ్ మెయిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సింగపూర్, యూఎస్, యూకే వంటి ప్రాంతాల్లోని ఉద్యోగులకు తొలుత ఇంటినుంచే పని చేయాలని కంపెనీ తెలిపింది. అందుకు వారు సిద్ధమవుతుండగా.. సరిగ్గా తెల్లవారుజామున ప్రభావిత ఉద్యోగులకు లేఆఫ్ మెయిల్స్ పంపింది. ఎలాంటి గందరగోళం జరగకుండా ఉండేందుకు సంస్థ ఇలాంటి చర్యలు తీసుకున్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యపై నెట్టింట తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక, మెటా తన సింగపూర్‌లోని టీమ్‌కు తొలుత ఈ మెయిల్స్ పంపించింది. ఉదయం 4 గంటలకు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1:30 గంటలకు వారికి అవి అందాయి. ఈ తొలగింపులకు ముందు ప్రపంచవ్యాప్తంగా మెటాలో దాదాపు 78 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా 10 శాతం అంటే.. దాదాపు 8,000 మందిని ఉద్యోగం నుంచి తొలగించనుంది. ఇందులో ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలు ప్రభావం కానున్నట్లు తెలుస్తోంది. కాగా..ఈ ఏడాది చివర్లో కంపెనీ మరికొన్ని తొలగింపులు చేసే అవకాశంఉన్నట్లుసమాచారం. 7వేలమందిని ఏఐ విధుల్లోకి మార్చనున్నట్లు మెటా హెచ్‌ఆర్ చీఫ్ జానెలలె గేల్ ఇప్పటికే తెలిపారు.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

### ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ



**హైదరాబాద్, మే 20:** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్,౧÷ర్ ఎక్సిటింగ్విషర్, ఎమ్జర్గ౧÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

## (మొదటిపేజీ తరువాయి)

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

జరగకుండా ర్ డిపాటంమెంట్ చర్యలు తీసుకోవాలి. మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొన్ని ÷ర్ డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి నగరంలో అడ్డగోలుగా ఫెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## ప్రజలంతా అప్రమత్తం కావాలి

సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేందప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్టాల్లో( అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు.

## పర్యాక రంగానికి ప్రోత్సాహం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి,మే20 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపో తున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునీకీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగ పడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

- 11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఎఇఎల్
- త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు



**అమరావతి,మే20 :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు నిర్మాణం పూర్తి కావడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు.భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయము, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రాయలసీమలో ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది. దీంతో స్థానిక యువతకు ఉపాధిఅవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

## కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు

- మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం



**అమరావతి,మే20 :** కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన మరోసారి విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశాలకు వెళ్లే ముందు అధికారిక అనుమతులు, వీసా వివరాలు పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

## రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు



**చిత్తూరు,మే 20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## ప్రవాసుల సంక్షేమానికి ప్రత్యేక కృషి



- తెలంగాణ ఎన్నారై సలహా కమిటీతో మంత్రి కొండపల్లి

**అమరావతి,మే20 :** ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారంఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఏపీఎన్ఆర్టీ విధానాలపై అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ సభ్యులు ఓ నివేదిక ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

### ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్

**భీమవరం,మే20 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ : ఇద్దరు మృతి


**యాదాద్రి భువనగిరి,మే20 :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బైపాస్ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఓ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను చందుపట్ల గ్రామానికి చెందిన జమ్మల లక్ష్మీకాంత్, సంగారెడ్డికి చెందిన వనపర్తి ప్రమోద్‌గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సంపాదకీయం

# దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి !

మనదేశంలో సరైన విధానాలు లేక పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. సరైన మార్కెటింగ్ ఉండదు. సరైన రవాణా సౌకర్యం ఉండదు. సరైన వేదికలు ఉండవు. మదనపల్లి టమోటాలు పండించినా అవి ప్రజలకు చేరవు. నిజామాబాద్ పసుపు ప్రజలకు భారంగా మారింది. గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చికి పేరొందినా ధర మా÷-తరం ప్రజలకు ఘాటెక్కిస్తుంది. వడ్లు, మక్కలు, శనగలు పండించినా వాటిని ప్రజలకు చేరువ చేసే యంత్రాంగం ఉండదు. దేశంలో ఏ మూల ఏం పండినా అది మారుమూల ప్రజలకు చేరవేసే సమర్థ వంతమైన మెకానిజం దేశంలో ఇంకా బలపడలేదు. అందుకే రైతులు తమ పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలు కలగడం లేదు. వ్యాపారులు కూడా వాటిని కొనుగోలు చేసి, ప్రజలకు చేరవేయడం లేదు. మనదగ్గర మక్కలు పండితే ధరలు రావు. కానీ విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ మాత్రం వందల్లో డబ్బులు పోసి పావుకిలో కొంటాం. అదే మన మక్కను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకో లేక పోతున్నాం. తాజాగా ఆక్వా రైతుల పరిస్థితి అదేవిధంగా ఉంది. విజినరీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారే తప్ప, అందుకు మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరారు. ఇది మంచి ఆలోచనగానే గుర్తించాలి. అలాగే ప్రజలకు కూడా ఆక్వాను నేరుగా సరఫరా చేయగలగాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గణనీయ స్థాయిలో భాగస్వామ్యమవుతున్న చేపల, రొయ్యల రైతులకు ఆపన్నహస్తం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసి సరిపెడితే ఎలా అన్నది ఆలోచించాలి. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా చిత్తశుద్ధి చూపించట్లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఈ నిర్వాకం ఆక్వా రైతులను అధోగతి పట్టిస్తోంది. ట్రంప్ సుంకాలు, ధరల పతనం, వ్యాధులు, మేత రేట్ల మోత, పెట్రో ఛార్జీల పెంపు.. ఆక్వా రైతును ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పుకోనీయడంలేదు. మరోవైపు రూ.వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం, పన్ను ఆదాయాలను తమ బొక్కసంలో వేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, ఇబ్బందులతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు ఆదుకోడానికి అస్సలు చేతులు రావట్లేదు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే బాదిన సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది రొయ్య రైతులు. మన రొయ్యలపై అమెరికా 60 శాతం వరకు దిగుమతి సుకం బాదింది. ఇక్కడ ధరలు 20-30 శాతం పడిపోయాయి. అమెరికా సుంకాల ప్రభావం మన రాష్ట్రం నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై పడింది. సుంకాలు తగ్గించేలా మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఆక్వా రైతులను ఆదుకోవడానికి ఎపిలో కూటమి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టుపట్టడం లేదు. ఒకటికి రెండు సార్లు లేఖలు రాయడం తప్ప టిడిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు. అంతలోనే ఫీడ్ కంపెనీలు ఇష్టానుసారం ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తాత్కాలికంగా ఆపించింది. ఫిబ్రవరిలో ఒకసారి ఫీడ్ ధరలను కిలోపై రూ.4 పెంచాయి. కేంద్రం కొన్ని రకాల పన్నులు తగ్గించిన సందర్భంలో కంపెనీలు నామమాత్రంగా ధరలు తగ్గించి, కొన్ని రోజులకే పెంచాయి. తిరిగి కిలోపై రూ.10 వరకు పెంచుతున్నట్లు ప్రకటించి వెనక్కి తగ్గాయి. ఎపి ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు. ప్రభుత్వం సమక్షంలో రైతులు, కంపెనీల మధ్య సంప్రదింపులతో జరగాలి. వరి, ఆహార ధాన్యాల కంటే చేపలు, రొయ్యల సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఊదరగొట్టాయి. దాంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. అనధికారిక సాగు ఇంకా ఎక్కువే ఉంటుంది. ఆక్వా సాగు రోజు రోజుకూ కాస్ట్లీ అయింది. రైతులు ఆ వైపు మళ్లడంతో గాలివాటుగానూ తయారైంది. వ్యాధులు, ప్రకృతి విపత్తులు తరచు నష్టాలు కలిగిస్తున్నాయి. తరచు ధరల పతనం, అదనంగా ట్రంప్ సుంకాల ప్రభావం, తాజాగా యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్‌కు కొరత. అంతలోనే వాటి ధరల పెంపు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. కూటమి సర్కార్ తాము ఫీడ్ ధరలు తగ్గించామని, యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామంటోంది. పెరిగిన ఫీడ్ ధరలతో పోల్చితే ప్రభుత్వం తగ్గించింది చాలా తక్కువ. విద్యుత్ సబ్సిడీకి సైతం పలు ఆంక్షలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ ఛార్జీలు సహా ఇతర సమస్యలను పరిష్కరించి ఆక్వారైతులను, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు దేశీయంగా వీటిని ప్రజలకు చేరువ చేయాలి. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలు కూడా చేర్చాలి. అందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. ప్రజల ఆహారం లో మన పంటలు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే, ఏ పంటయినా అమ్ముడు పోతుంది. మనదేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు చేరేలా చేయాలి. అలా చేయకుండా ఎన్ని ప్రకటనలు గుప్పించినా లాభం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. రైతులు పండించే పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేనంత కాలం ఇలాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సిందే. అందుకు ప్రభుత్వాలదే బాధ్యత.

# ఎబోలాపై అప్రమత్తమైన భారత్



## ప్రజలకు హెచ్చరిక చేసిన అధికారులు

**న్యూఢిల్లీ,మే19 :** ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా సహా పలు దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా విజృంభిస్తోంది. ఈ ప్రాణాంతక వ్యాధి కారణంగా ఇప్పటికే 100 మంది మృతి చెందారు. 390 అనుమానిత కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాంగోలోని ఆరుగురు అమెరికన్లకు ఈ వ్యాధి సోకినట్లు పేర్కొన్నారు. వీరిని క్వారంటైన్ కోసం సురక్షిత ప్రదేశానికి తరలించేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఎబోలా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఎబోలా వ్యాప్తిని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) నిశితంగా గమనిస్తోందని, దేశంలోకి ఈ వ్యాధి ప్రవేశించ కుండా నిఘా పెట్టిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో ఎబోలా వ్యాప్తి లేనప్పటికీ అంతర్జాతీయ ప్రయాణాలు, ప్రపంచ అనుసంధానం కారణంగా భారత్ అంటువ్యాధుల ముప్పు పట్ల అప్రమత్తంగా ఉండాలని దిల్లీలోని ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ హెచ్చరించారు. ప్రస్తుతం దేశానికి ఎబోలా ముప్పు తక్కువగానే ఉందని, ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఆయన సూచించారు.

# ఎబోలా అరికట్టే చర్యలు బలోపేతం

**ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు**

**వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా**

**వాషింగ్టన్,మే19 :** ఎబోలా వ్యాప్తిని నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలను బలోపేతం చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిలో భాగంగా వ్యాధి వ్యాప్తి చెందిన ఆఫ్రికా ప్రాంతాల నుండి వచ్చే విమాన ప్రయాణికులను పరీక్షించడంతో పాటు, వీసాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డి ఆర్ సి) లో ప్రాణాంతకమైన ఎబోలా వ్యాప్తిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన నేపథ్యంలో, యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ఈ నివారణ చర్యలను చేపట్టింది. విమానాశ్రయాలలో స్క్రీనింగ్‌తో పాటు, గత 21 రోజులలోపు ఉగాండా, డిఆర్‌సి, దక్షిణ సూడాన్‌లకు ప్రయాణించిన అమెరికా యేతర పాస్‌పోర్ట్ హోల్డర్లపై ప్రవేశ ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఉగాండాలోని కంపాలాలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయం అన్ని వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేసి, ప్రభావితమైన దరఖాస్తుదారులకు సమాచారం అందించింది. డి ఆర్ సి లో ఉన్న ఒక అమెరికన్




సిబ్బందికి ఎబోలా వైరస్ సోకినట్లు డబ్ల్యుహెచ్ ఒ ప్రతినిధి సతీష్ పిళ్ళై ధృవీకరించారు. ఆ వ్యక్తికి పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో, చికిత్స నిమిత్తం జర్మనీకి తరలించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. అలాగే అతనితో పరిచయం ఉన్న మరో ఆరుగురిని క్వారంటైన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు తక్షణ ప్రమాదం తక్కువగానే ఉందని అంచనా వేస్తున్నామని, అయితే మారుతున్న పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తున్నట్లు సిడిసి తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూనే, ప్రస్తుతానికి ఇది ఆఫ్రికాకే పరిమితమైందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఎబోలా సంక్షోభంపై ట్రంప్ ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఒ) నుండి అధికారికంగా వైదొలగడం, గతంలో ఎబోలా నివారణలో కీలక పాత్ర పోషించిన 'యుఎస్ ఎఐడి' (యుఎస్ ఎఐడి) నిధులలో కోత విధించడం ప్రస్తుత నియంత్రణ ప్రయత్నాలపై ప్రతికూల ప్రభావం చూపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం తీసుకుంటున్న ప్రయాణ నిషేధాలు కేవలం నాటకమేనని, ట్రంప్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా వెనుకబడి వ్యవహరిస్తోందని జార్జ్‌టౌన్ యూనివర్శిటీ నిపుణులు మాథ్యూ కావనాగ్ విమర్శించారు. గతంలో ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయం వల్ల వ్యాధిని వేగంగా అరికట్టగలిగారని, కానీ ఇప్పుడు వందలాది కేసులు నమోదై, తీవ్రంగా వ్యాపించిన తర్వాతే చర్యలు చేపట్టడం అమెరికా వ్యూహాత్మక వైఫల్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తాము స్థానిక ఆరోగ్య సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, తక్షణ ప్రతిస్పందన చర్యల కోసం 13 మిలియన్ డాలర్ల సహాయాన్ని సమీకరించినట్లు సిడిసి ప్రకటించింది.

# ఆదానీపై అమెరికాలో కేసులు కొట్టివేత

- **ఆధారాలు లేవని తేల్చిన న్యాయశాఖ**

**న్యూయార్క్,మే19 :** అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న కేసులను అమెరికా న్యాయ శాఖ పూర్తిగా కొట్టివేసింది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) సహా పలు ఏజెన్సీలు ఈ కేసులను కొట్టివేశాయి. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, లంచాలు ఇచ్చినట్లుగా కూడా రుజువులు లేవని తేల్చింది. భారతదేశంలో ఒక సోలార్ పవర్ అమ్మకాల కాంట్రాక్టును గెలుచుకోవడానికి రూ. 2,000 కోట్లకు పైగా లంచాలు ఇచ్చారని, అలాగే పలు దశల్లో అమెరికన్ పెట్టుబడిదారుల నుంచి డబ్బు వసూలు చేశారని అదానీపై అమెరికాలో కేసులు నమోదయ్యాయి. అమెరికాలో ఇటువంటి ఆరోపణలను పూర్తిగా కొట్టివేయడం ఒక అసాధారణ చర్య అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఈసీ దాఖలు చేసిన కేసును పరిష్కరించుకోవడానికి అదానీ 6 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించినట్లు కోర్టు పత్రాలు చూపిస్తున్నాయి. సాగర్ అదానీ కూడా 12 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించారు. తఎల్‌పీజీ దిగుమతులకు సంబంధించి ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ యొక్క ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫ్ఏసి) దాఖలు చేసిన కేసు కూడా



పరిష్కరించబడింది. ఈ ఒప్పందం 275 మిలియన్ డాలర్లకు కుదిరింది. అదానీ గ్రీన్ ఎనర్జీ మరియు అమెరికాకు చెందిన అజూర్ కంపెనీ, తమ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ) తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్ఈసీఐ నుంచే విద్యుత్‌ను కొనుగోలు చేసేలా ప్రభావితం చేయడానికి గౌతమ్ అదానీ నేరుగా జోక్యం చేసుకున్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అదానీ జరిపిన సమావేశంపై కూడా ఆరోపణలు ఉన్నాయి. నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీకి, ఎస్ఈసీ పంపిన సమన్లను జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది.

# శాండియాగో ఇస్లామిక్ సెంటర్‌లో కాల్పులు

- **ముగ్గురు మృతి..పోలీసుల దర్యాప్తు**

**శాన్ డియాగో, మే20 :** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. శాన్ డియాగోలోని ఒక ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. మసీదు, ఇస్లామిక్ పాఠశాల ఉన్న సముదాయంలో ఈ దాడి చోటుచేసుకుంది. జాతి విద్వేషం, మతపరమైన ద్వేషమే ఈ ఘటన వెనుక కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దక్షిణ కాలిఫోర్నియాలో సోమవారం జరిగిన ఈ ఘటనలో దాడికి పాల్పడిన ఇద్దరు యువకులు కూడా తుపాకీ గాయాలతో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తమను తామే కాల్చుకున్నట్లు భావిస్తున్నామని శాన్ డియాగో పోలీస్ చీఫ్ స్కాట్ వాల్ వెల్లడించారు. ఇది ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన దాడి కావడంతో, జాతి వివక్షాపూరిత నేరంగా దర్యాప్తు చేస్తున్నాం అని ఆయన మీడియాకు తెలిపారు. దుండగుల వయస్సు



17, 19 సంవత్సరాల మధ్య ఉండొచ్చని అధికారులు పేర్కొన్నారు. మృతులలో ఒకరు ఇస్లామిక్ సెంటర్‌లో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నారని, ఆయన సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు. మరణించిన ముగ్గురూ పెద్దవారేనని, పాఠశాలలో ఉన్న పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు. ఇస్లామిక్ సెంటర్ ఇమామ్ తాహా హసన్ మాట్లాడుతూ, తమ కేంద్రం ముస్లింలతో పాటు ముస్లిమేతరులు కూడా ప్రార్థనలు, విద్య కోసం వచ్చే ప్రదేశమని చెప్పారు. ప్రార్థనా స్థలాలపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టాడ్ గ్లోరియా మాట్లాడుతూ, శాన్ డియాగోలో జాతి విద్వేషానికి స్థానం లేదని, ముస్లిం సమాజానికి పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇది అత్యంత భయంకరమైన ఘటన అని పేర్కొన్నారు. యూఎస్ కాంగ్రెస్ సభ్యురాలు సారా జాకబ్స్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. స్థానిక పోలీసులతో పాటు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) కూడా దర్యాప్తులో పాల్గొంటుందని ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో న్యూయార్క్ లోని ప్రధాన మసీదుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

- **భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్**
- **తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి**
- **హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా**
- **విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం**

**హైదరాబాద్, మే 20:** సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63



కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాలు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

# రైస్ మిల్లుల్లో ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీలు..



**బలగం టీవీ, వేములవాడ:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మర్రిపల్లి, కొలనూరు గ్రామాలలో ఉన్న రైస్ మిల్లులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో జాప్యం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లింగ్ ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల యువతకు సువర్ణావకాశం

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 'ఏఐ అండ్ లైఫ్ స్కిల్స్' ఉచిత శిక్షణ...

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, నర్సింగ్, పాలిటెక్నిక్, మరియు పీజీ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు బీసీ స్టడీ సర్కిల్ ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో »AI & Life Skills Training Programme' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు జీవన నైపుణ్యాల శిక్షణ) నిర్వహించనున్నట్లు డైరెక్టర్ జె. వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఈ వర్క్‌షాప్/ట్రైనింగ్ కార్యక్రమం జరగనుంది.

ఈ శిక్షణా కార్యక్రమం వచ్చే నెల 01-06-2026 నుండి 04-06-2026 వరకు (4 రోజుల పాటు) నిర్వహించబడుతుంది. ఆధునిక టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, యువత తమ నిత్య జీవితంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్ కూడా అందజేస్తారు.

**కావలసిన అర్హతలు / సమర్పించాల్సిన పత్రాలు:**
ఈ శిక్షణకు హాజరుకాదలచుకున్న అభ్యర్థులు కింద పేర్కొన్న సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులను అందజేయాల్సి ఉంటుంది:
- ఆధార్ కార్డు
- కుల ధృవీకరణ పత్రం
- ఆదాయ ధృవీకరణ పత్రం
- విద్యార్హతల సర్టిఫికెట్లు
- రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు

**దరఖాస్తుకు చివరి తేదీ, సంప్రదించాల్సిన నంబర్:**
ముఖ్య గమనిక: ఆసక్తి గల అభ్యర్థులు పైన పేర్కొన్న అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో ఈ నెల 30-05-2026 సాయంత్రం 5:00 గంటల లోపు రాజన్న సిరిసిల్లలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి.
మరింత సమాచారం లేదా సందేహాల కొరకు ఈ క్రింది ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు: ??
ఫోన్ నంబర్: 08723-223004
చిరునామా: బీసీ స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల.

# ధాన్యం సేకరణకు గోదాంలను సిద్ధం చేయాలి

- **రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి పౌర సరఫరాల, సహకార, గ్రామీణాభివృద్ధి, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, వాహనాలు, హమాలీల సంఖ్య పెంపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ తదితర అంశాలపై ఆమె సుదీర్ఘంగా సమీక్షించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతోందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను త్వరితగతిన తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని రవాణా కాంట్రాక్టర్లను ఆదేశించారు. హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కులలో అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వడ్లను కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు పెద్ద ఎత్తున సన్న రకం వరి సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కు

- **ఎంపీ వద్దిరాజు**

**బలగం టీవి, ఖమ్మం**
కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను ఏకాకిని చేసే ఏకైక ఎజెండాతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా ప్రజాబలం దిండిగా ఉన్న బీఆర్ఎస్ ను ఆ రెండు పార్టీలు ఏమి చేయలేవన్నారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి, తక్కళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన బుధవారం సమన్వయకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని,ఇక్కడ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల దృష్టి కేవలం సంపాదనపైనే తప్ప ప్రజలకు మంచి చేయాలని ఏమాత్రం కూడా లేదన్నారు.బీఆర్ఎస్ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి,ప్రజా సంక్షేమం గురించి చెప్పుకునేందుకు చాలా అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ సర్కారులో అంతా శూన్యమేనని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.చట్టసభల్లోమహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కేసీఆర్ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని వివరించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చి అమలు చేయకుండా ఘోరంగా మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు.ఈ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించడం లేదని,యువతకు ఉద్యోగాలు లేవని,రైతులు పండించిన పంట కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల నాటికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయని,యువతకు,మహిళలకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తమిళనాడులో యువత సంపూర్ణ మద్దతునివ్వడంతో విజయ్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు.బీఆర్ఎస్ కూడా యువతను,మహిళలను మరింత ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఇంకా రెండున్నరేళ్ల కాంగ్రెస్ దరిద్రాన్ని అనుభవించక తప్పదని, "రేవంత్ పోవాలి-కేసీఆర్ రావాలి" అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎన్నికల్లో కేసీఆర్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మనమందరం మరింత క్రమశిక్షణతో,ఐకమత్యంతో ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రుల గూబ గుయ్యి మనేలా 10కి 10 సీట్లను బీఆర్ఎస్ గెల్చుకునేలా కష్టపడుదామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ,ఖమర్, పగడాల నాగరాజు, మంజుల,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ కూలీలకు భోజన సదుపాయం ఏర్పాటు..

**బలగం టీవీ, వేములవాడ:**
వడదెబ్బ తగలకుండా గ్రామ ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ కడారి సంధ్య -తిరుపతి కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఉదయం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఉపాధి హామీ కూలీలకు పాలకవర్గం ఆధ్వర్యంలో వంట వార్పు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎదురు గట్ల గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు ఉదయం పనుల్లోకి వెళుతున్న క్రమంలో పాలకవర్గం నిర్ణయంతో బుధవారం రోజున కూలీలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు వివిధ పనులకు వెళ్లే సందర్భంలో పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు నవ్య -వేణు, విజయ- వెంకటేశం, భీరయ్య, ప్రకాష్, రాజేంద్రప్రసాద్, లతికా -రాజు, ప్రణయ్, గ్రామస్తులు రాజయ్య, గంగారెడ్డి, రవి, దేవయ్య, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యల నియంత్రణకే కార్డన్ సెర్చ్‌లు



- **హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్**
- **కోర్కల్ గ్రామంలో భారీ తనిఖీలు నిర్వహించిన పోలీసులు**

**బలగం టీవీ, వీణవంక**
సమాజంలో అసాంఘిక చర్యలను నియంత్రించేందుకు గ్రామాల్లో కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నట్లు హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలాం ఆదేశాల మేరకు వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో గ్రామంలోని 50 ద్విచక్ర వాహనాలు, 7 నాలుగు చక్రాల వాహనాలు, ఒక ఇసుక ట్రాక్టర్‌ను పరిశీలించారు. సరైన ధృవపత్రాలు లేని వాహన దారులకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనాలకు ఇన్సూరెన్స్‌తో పాటు అవసరమైన అన్ని ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వేసవి కాలంలో దొంగతనాలకు అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, శంకరపట్నం ఎస్ఐ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ-అనిల్, సుమారు 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# దేవాలయంలో చోరీకి పాల్పడిన నిందితుడు అరెస్ట్

- **పంచలోహ గరుడ వాహనం అపహరణ కేసులో రిమాండ్‌కు తరలింపు**
- **వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితుడు ఒంగోలు జిల్లా పొర్సిపాడు మండలం మ్యాదరమెట్ల గ్రామానికి చెందిన చైతన్య మణికంఠ (21)గా గుర్తించారు. ప్రస్తుతం వేములవాడ తెలుకుంట ఇంద్రనగర్ (అగ్రహారం)లో నివాసముంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీఐ వివరాల ప్రకారం.. కూలి పనుల ద్వారా వచ్చే ఆదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో చైతన్య మణికంఠ దొంగతనాల వైపు మళ్లాడు. గతంలో కూడా బోయినపల్లి, జమ్మికుంట ప్రాంతాల్లో దేవాలయాల్లో చోరీలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించినప్పటికీ అతనిలో మార్పు రాలేదని తెలిపారు. ఈ క్రమంలో తన బంధువులైన బోదాసు యాదగిరి (కొహెడ మండలం బస్వాపూర్ గ్రామం), కొమిరె శ్రీను (నంగునూరు మండలం బద్ది పడగ గ్రామం)లతో కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు ప్రణాళిక రచించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 21న ముగ్గురు కలిసి ద్విచక్ర వాహనంపై తంగళ్లపల్లికి వచ్చి గ్రామంలో రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుని మరుసటి రోజు తెల్లవారుజామున ఆలయ ప్రాంగణానికి వెళ్లి యాగశాల తలుపు తాళాన్ని బండరాయితో పగులగొట్టి అందులో ఉన్న పంచలోహ గరుడ వాహనాన్ని అపహరించి పరారైనట్లు చెప్పారు.ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 19న వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనంపై సిద్దిపేట వైపు వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో మరో ఇద్దరితో కలిసి దేవాలయంలో చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. నిందితుడి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ ఉపేంద్ర చారి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుళ్లు సంపత్, శ్రావణ్‌లను సీఐ నాగేశ్వరరావు అభినందించారు.




# ఇల్లంతకుంటలో మెడికల్ షాప్‌లు బంద్

**బలగం, టీవీ ఇల్లంతకుంట**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో అల్ ఇండియా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని అన్ని మెడికల్ దుకాణాలు బంద్ నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు సామ జలపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ఫార్మసీ లు స్వచ్ఛందంగా బంద్ చేసి ఆన్లైన్ అమ్మకాలను, నకిలీ మందులను నిలిపి వేయాలని డిమాండ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాసారపు హరీష్, దుద్దెడ రాజు,ఏనుగు నవీన్, భూంపల్లి రవీందర్ రెడ్డి,దాసరి ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రాజమౌళికి ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిలు పరామర్శ

**బలగం టీవి, ఖమ్మం**
తెలంగాణ సమాచార,పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్ రాజమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం జమ్మిబండలోని శ్రీరక్ష హాస్పిటల్ వారి రిహాబ్ బుద్ధలో ప్రముఖ డాక్టర్ జీ.వెంకటేశ్వర్లు (జీవీ) పర్యవేక్షణలో వైద్య సేవలు పొందుతున్నారు.ఈ సమాచారం తెలిసి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావులు ఖమ్మం అడ్వకేట్స్ జేఏసీ చైర్మన్ చైర్మన్ బిచ్చాల తిరుమలరావుతో కలిసి బుధవారం మధ్యాహ్నం రిహాబ్ బుద్ధలో రాజమౌళిని పరామర్శించారు.ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని రవిచంద్ర, రవీందర్ రావు, తిరుమలరావులు ఆకాంక్షించారు.




# దేవాలయ దొంగతనాల నిందితుడు అరెస్ట్

- **బంగారు పుస్తెలు, వెండి కళ్ళు, నగదు, స్పీకర్లు స్వాధీనం**
- **నిందితునిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదు.**
- **వివరాలు వెల్లడించిన చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సర్కిల్ పరిధిలో వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి బంగారు పుస్తెలు, వెండి కళ్ళు, నగదు రూ.2,000, కార్ జాకీ, రెండు స్పీకర్లు స్వాధీనం చేసుకున్నట్లు చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్ వెల్లడించారు. అరెస్ట్ చేసిన నిందితుడు కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మోకినపల్లి బాబుగా పోలీసులు గుర్తించారు.

ఈ సందర్భంగా సి.ఐ రవీందర్ మాట్లాడుతూ.. నిందితుడు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని భావించి దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. సుద్దాల ఎల్లమ్మ దేవాలయం, కొలనూరు ఎల్లమ్మ దేవాలయం, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయం, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయం, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయం, రామన్నపేట దాసాంజనేయ దేవాలయం మరియు రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయాల్లో దొంగతనాలు చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. దొంగిలించిన సొత్తును వేములవాడలో విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో పల్లిమక్త గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగిలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, నగదు రూ.2,000తో పాటు నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగిలించిన వెండి కళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజులను సి.ఐ రవీందర్ అభినందించారు.

# లేని ఎయిర్ బేస్‌లపై దాడి చేశామన్న పాక్ సైనికాధికారి



**వాస్తవాలు బయటపడటంతో విమర్శల వెల్లువ**

**పాక్ అధికారిపై సోషల్ మీడియాలో ట్రోల్స్**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

గత ఏడాది భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారత్––పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యాధికారి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన కెప్టెన్ మునీబ్ జమాల్ ఇటీవల అక్కడి ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ భారతదేశంలోని రెండు ఎయిర్‌బేస్‌లపై పాక్ విజయవంతంగా దాడులు నిర్వహించిందని పేర్కొన్నారు. రాజౌరి ఎయిర్‌బేస్, మామున్ ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఆయన తెలిపారు. అయితే, ఆయన పేర్కొన్న ప్రాంతాల్లో అసలు ఎయిర్‌బేస్‌లే లేవని తర్వాత వెల్లడైంది. రాజౌరి జమ్మూ కాశ్మీర్‌లోని ఒక జిల్లా మాత్రమే కాగా, అక్కడ ఎటువంటి వైమానిక స్థావరం లేదని సమాచారం. అలాగే మామున్ అనేది పఠాన్‌కోట్ సమీపంలోని మిలిటరీ కంటోన్మెంట్ ప్రాంతం మాత్రమేనని, అక్కడ కూడా ఎయిర్‌బేస్ లేదని రక్షణ నిపుణులు చెబుతున్నారు.

దీంతో పాక్ అధికారిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి. "లేని ఎయిర్‌బేస్‌లపై ఎలా దాడి చేశారు?" అంటూ భారతీయ నెటిజన్లతో పాటు పాకిస్తాన్‌కు చెందిన సోషల్ మీడియా వినియోగదారులు కూడా ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇండియాలో పాక్ క్షిపణి శకలాలు లభించాయని మునీబ్ జమాల్ చేసిన వ్యాఖ్యలు కూడా వాస్తవాలకు విరుద్ధమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బార్మర్, జలంధర్, సిర్సా సమీప ప్రాంతాల్లో కొన్ని శకలాలు లభించినప్పటికీ, అవి ఆయన చెప్పిన ప్రాంతాలకు సంబంధం లేదని చెబుతున్నారు. అలాగే 2025 సెప్టెంబర్‌లో ఫతా-1 క్షిపణి శకలాలు శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపంలో గుర్తించిన ఘటనను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం చేసిన వ్యాఖ్యలు నిరాధారమని సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు ఫెన్సింగ్‌కు 27 కి.మీ భూమి ఇవ్వడానికి సిద్ధం

**పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి**

**సరిహద్దు భద్రత కోసం బీఎస్ఎఫ్‌కు భూముల బదిలీ ప్రక్రియ ప్రారంభం**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**



సువేందు అధికారి ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు ఫెన్సింగ్ కోసం 27 కిలోమీటర్ల మేర భూమిని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌కు (బీఎస్ఎఫ్) అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. సరిహద్దు అవుట్‌పోస్టులు (బీఓపీ), బీఎస్ఎఫ్ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన భూమిని కూడా అందజేస్తామని తెలిపారు. హౌరాలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు ఫెన్సింగ్ పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, బీఎస్ఎఫ్ పలుమార్లు భూమి కేటాయించాలని కోరినా గత ప్రభుత్వంనుంచి సహకారం లభించలేదని సువేందు అధికారి ఆరోపించారు. "గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దేశ భద్రత, రాష్ట్ర భద్రత ప్రమాదంలో పడింది. ఇప్పుడు దేశభక్తి గల ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరిస్థితి మారింది. రెండు వారాల్లోనే అధికారులు భూమి బదిలీకి సిద్ధమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు.

**తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం**

సరిహద్దు ఫెన్సింగ్‌కు అవసరమైన భూమిని బీఎస్ఎఫ్‌కు బదిలీ చేయాలని ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నట్లు సీఎం వెల్లడించారు. మరో 45 రోజుల్లో భూముల బదిలీ ప్రక్రియ పూర్తవుతుందని, అనంతరం బీఎస్ఎఫ్ ఫెన్సింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తుందని తెలిపారు. అక్రమ చొరబాట్ల సమస్యను తక్కువ సమయంలోనే అదుపులోకి తీసుకురాగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ వలసలు, భద్రతా సమస్యలు రాజకీయంగా ప్రధాన చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం కథనం కల్పితం

**ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**

**మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు**

**బలగం టీవీ, అమరావతి**



అభినయ్ దర్శన్పై జరిగినట్లు ప్రచారం జరిగిన హత్యాయత్నం ఘటన పూర్తిగా కల్పితమని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసినట్లు అమిత్ బర్దార్ తెలిపారు. ఇటీవల చింతపల్లి పరిసర ప్రాంతాల్లో తన కారుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని, తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డానని అభినయ్ దర్శన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే పోలీసుల దర్యాప్తులో ఈ ఘటన నాటకమని తేలినట్లు ఎస్పీ వెల్లడించారు.

మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ.. ఈ కేసులో ఏ1గా అభినయ్ దర్శన్‌ను చేర్చినట్లు తెలిపారు. ఏ2గా బిల్లా కిరణ్, ఏ3గా కె. బెన్హర్, ఏ4గా భానుప్రసాద్ పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే ఘటనకు సహకరించిన వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, సత్యరాజు, ఇంద్రకుమార్‌లపై కూడా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారనే అభియోగాల కింద కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అభినయ్ దర్శన్‌పై గతంలో కూడా పలు కేసులు నమోదై ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. వరకట్న వేధింపులు, యువతిని వేధించిన కేసులు కూడా ఉన్నట్లు వెల్లడించారు.

## ఆరు గంటల్లో వాటర్‌ట్యాంక్ టెండర్ ఖరారు..

**విమర్శల నేపథ్యంలో టెండర్ రద్దు చేసిన టీవీకే ప్రభుత్వం**

**బలగం టీవీ, చెన్నై**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంపై మరో వివాదం తెరపైకి వచ్చింది. కాంచీపురం జిల్లాలో వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి సంబంధించిన టెండర్‌ను కేవలం ఆరు గంటల్లో ఖరారు చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆ టెండర్‌ను రద్దు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖ మే 19న 30 వేల లీటర్ల సామర్థ్యంతో ఎత్తైన నీటి ట్యాంకు నిర్మాణానికి రూ.16.83 లక్షల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించింది. ఉదయం 9 గంటలకు టెండర్ నోటిఫికేషన్‌ను వెబ్‌సైట్‌లో ఉంచగా, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే బిడ్ దాఖలు చేసేందుకు గడువు ఇచ్చింది. దీంతో టెండర్ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

టెండర్‌కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిపక్ష డీఎంకే తీవ్ర స్థాయిలో స్పందించింది. కేవలం ఆరు గంటల్లో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి, అవసరమైన పత్రాలు సమర్పించడం సాధ్యమేనా అని డీఎంకే రాష్ట్ర ఉప కార్యదర్శి అముతరసన్ ప్రశ్నించారు. "ఇది పరిపాలనా వేగం కాదు.. ముందే నిర్ణయించిన కాంట్రాక్ట్ రాజకీయాలు" అంటూ మంత్రి ఎన్. ఆనంద్‌పై విమర్శలు గుప్పించారు. ఒక నిర్దిష్ట సంస్థకు లాభం చేకూర్చేందుకే ఈ టెండర్ రూపొందించారని డీఎంకే ఆరోపించింది. టెండర్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది. విమర్శలు తీవ్రరూపం దాల్చడంతో ప్రభుత్వం "పరిపాలనా కారణాల వల్ల" టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## యూపీలో బీజేపీకి అనుకూల వాతావరణం.. పంజాబ్‌లో హోరాహోరీ పోటీ: ప్రదీప్ గుప్తా

**ఆప్ పాలనపై పంజాబ్ ప్రజల్లో మిశ్రమ స్పందన**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**




ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ పోల్‌స్టర్, యాక్సిస్ మై ఇండియా అధినేత ప్రదీప్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఉందని, పంజాబ్‌లో మాత్రం రాజకీయ పరిస్థితులు క్లిష్టంగా మారాయని అన్నారు.

ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... యూపీలో అధికార బీజేపీపై ప్రజలు ఎక్కువగా సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. "ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే యూపీలో బీజేపీకి పెద్దగా ఇబ్బందులు కనిపించడం లేదు. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున రాజకీయ పరిస్థితులు వేగంగా మారే అవకాశం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు కనీసం ఏడాది ముందు నుంచే తమ సంస్థ క్షేత్రస్థాయిలో సర్వేలు ప్రారంభిస్తుందని, ప్రజల అభిప్రాయాల్లో మార్పులను ముందుగానే అంచనా వేయగలుగుతున్నామని చెప్పారు.

పంజాబ్ రాజకీయాలపై స్పందిస్తూ... గత ఎన్నికల్లో కనిపించిన ముక్కోణపు పోటీ ఈసారి నాలుగు పార్టీల మధ్య జరుగుతుందని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనపై ప్రజల్లో మిశ్రమ స్పందన ఉందన్నారు. "కొన్ని వర్గాలు ఆప్ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నప్పటికీ, మరికొన్ని వర్గాల్లో అసంతృప్తి కనిపిస్తోంది. నాలుగు పార్టీల మధ్య పోటీ ఉండటంతో ఓట్ల చీలిక కీలక పాత్ర పోషించవచ్చు" అని తెలిపారు. ఓట్ల విభజన జరిగితే తక్కువ శాతం ఓట్లతోనే పార్టీలు విజయం సాధించే అవకాశముందని ప్రదీప్ గుప్తా అభిప్రాయపడ్డారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో 26 నుంచి 29 శాతం ఓట్లతోనే ప్రభుత్వాలు ఏర్పడిన ఉదాహరణలను గుర్తుచేశారు. "సుమారు 25 నుంచి 30 శాతం ఓట్లు వచ్చినా, ప్రతిపక్ష ఓట్లు చీలిపోతే విజయం సాధించడం సాధ్యమే. అందుకే పంజాబ్ ఎన్నికలు ఈసారి అత్యంత ఆసక్తికరంగా మారాయి" అని పేర్కొన్నారు.

# మెటాలో భారీ ఉద్యోగ కోతలు ప్రారంభం

**తెల్లవారుజామున 4 గంటలకే ఉద్యోగుల ఇన్‌బాక్స్‌లలో లేఆఫ్ మెయిల్స్**

**ఏఐ ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరిస్తున్న మెటా**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ప్రపంచ ప్రముఖ సోషల్ మీడియా సంస్థ మెటా భారీ స్థాయిలో ఉద్యోగ కోతలు ప్రారంభమయ్యాయి. సింగపూర్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే లేఆఫ్ మెయిల్స్ రావడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

అంతర్జాతీయ మీడియా సంస్థ బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులకు దశలవారీగా ఉద్యోగాల తొలగింపు సమాచారం అందుతోంది. సింగపూర్ ఉద్యోగులు మొదటగా ఈ మెయిల్స్ అందుకోగా, యూరప్, అమెరికా ఉద్యోగులకు ఆయా టైమ్‌జోన్ల ప్రకారం సమాచారం పంపనున్నట్లు తెలిసింది. సంస్థ అంతర్గత మెమోలో మెటా హెడ్ ఆఫ్ పీపుల్ జానెల్ గేల్ సంస్థ పునర్వ్యవస్థీకరణపై వివరణ ఇచ్చారు. చిన్న టీమ్‌లతో వేగంగా పనిచేసే ఫ్లాట్ స్ట్రక్చర్‌ను




అమలు చేయడం ద్వారా సంస్థ మరింత ఉత్పాదకత సాధిస్తుందని పేర్కొన్నారు. లేఆఫ్‌లకు ముందు ఉద్యోగులను ఇంటి నుంచే పని చేయాలని సంస్థ సూచించినట్లు సమాచారం. ఇదే సమయంలో సుమారు 7 వేల మంది ఉద్యోగులను ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, ఏఐ ఏజెంట్ల అభివృద్ధి బృందాలకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగ కోతలు ప్రధానంగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ విభాగాలపై ప్రభావం చూపనున్నాయని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ ఏడాది చివరివరకు కూడా మరిన్ని ఉద్యోగ కోతలు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మెటా సీఈఓ Mark Zuckerberg సంస్థలో కృత్రిమ మేధస్సు అభివృద్ధినే అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. Google, OpenAI వంటి సంస్థలతో పోటీ నేపథ్యంలో ఈ ఏడాది ఏఐ రంగంలోనే 100 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, సంస్థలో జరుగుతున్న మార్పులు, ఏఐ శిక్షణ కోసం ఉద్యోగుల పరికరాల వినియోగ డేటా సేకరణపై ఉద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతోంది. కీ స్ట్రోక్స్, స్క్రీన్ కంటెంట్ వంటి వివరాలను ఏఐ ట్రైనింగ్ కోసం సేకరించవద్దంటూ వెయ్యికి పైగా ఉద్యోగులు పిటిషన్‌పై సంతకాలు చేసినట్లు సమాచారం. ఇన్వెస్టర్లు కూడా మెటా భారీ ఏఐ ఖర్చులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజా ఉద్యోగ కోతల ద్వారా సుమారు 3 బిలియన్ డాలర్లు ఆదా అయ్యే అవకాశమున్నప్పటికీ, సంస్థ ఏఐ ఖర్చులు ఈ ఏడాది 145 బిలియన్ డాలర్ల వరకు చేరవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# చైనాలో పుతిన్-జిన్‌పింగ్ భేటీ

**ట్రంప్ పర్యటన అనంతరం బీజింగ్‌లో రష్యా-చైనా సంబంధాలకు మరింత బలం**

**ప్రపంచ వ్యవహారాల్లో ఉమ్మడి సహకారంపై ఇరు దేశాధినేతల దృష్టి**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**



వ్లాదిమిర్ పుతిన్ చైనా పర్యటనలో భాగంగా బుధవారం షి జిన్‌పింగ్‌తో కీలక భేటీ నిర్వహించారు. సమావేశం అనంతరం ఇరు దేశాధినేతలు పరస్పరం చేతులు కలుపుకుని చిరునవ్వులతో కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. మంగళవారం సాయంత్రం బీజింగ్‌కు చేరుకున్న పుతిన్‌కు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఘన స్వాగతం పలికారు. ఇది పుతిన్ చైనాకు చేస్తున్న 25వ పర్యటన కావడం విశేషం. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్ పర్యటన ముగిసిన కొద్ది రోజులకే పుతిన్ చైనా చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**"అస్థిర ప్రపంచంలో స్థిరత్వానికి చైనా-రష్యా సంబంధాలు"**

సమావేశంలో షి జిన్‌పింగ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా "ఏకపక్ష ఆధిపత్య ధోరణులు పెరుగుతున్నాయి" అని వ్యాఖ్యానించారు. చైనా-రష్యా కలిసి మరింత న్యాయసమ్మతమైన, సమానత్వంతో కూడిన ప్రపంచ పరిపాలన వ్యవస్థ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు అమెరికాపై పరోక్ష విమర్శలుగా భావిస్తున్నారు.పుతిన్ మరోసారి జిన్‌పింగ్‌ను "ప్రియ మిత్రుడు"గా అభివర్ణించారు. గత 25 ఏళ్లలో రష్యా-చైనా ద్వైపాక్షిక వాణిజ్యం ముప్పై రెట్లు పెరిగిందని తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాలు అపూర్వ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు.

**వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం**

ప్రపంచ రాజకీయాల్లో పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ శక్తిగా నిలవాలని రష్యా, చైనా ప్రయత్నిస్తున్నాయి. అమెరికా, యూరప్ విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా రష్యాకు చైనా కీలక వాణిజ్య భాగస్వామిగా మారింది. ప్రస్తుతం రష్యా చమురు ఎగుమతుల్లో దాదాపు సగం చైనా కొనుగోలు చేస్తోంది.

ఇరు దేశాలు బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత సమన్వయంతో పనిచేయనున్నట్లు పుతిన్ తెలిపారు.

**2001 ఒప్పందానికి మరోసారి పొడిగింపు**

2001లో అప్పటి చైనా అధ్యక్షుడు జియాంగ్ జెమిన్, పుతిన్ కలిసి కుదుర్చుకున్న "ట్రీటీ ఆఫ్ గుడ్ నెయిబర్‌లినెస్ అండ్ ఫ్రెండ్లీ కోఆపరేషన్" ఒప్పందాన్ని మరోసారి పొడిగించినట్లు సమాచారం. ఈ ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య శాంతియుత సంబంధాలు, ఆర్థిక సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యానికి బలమైన పునాది ఏర్పడింది.

**పశ్చిమ ఆసియాపై జిన్‌పింగ్ ఆందోళన**

పశ్చిమ ఆసియా పరిస్థితులపై కూడా షి జిన్‌పింగ్ స్పందించారు. ఆ ప్రాంతం ప్రస్తుతం కీలక మలుపులో ఉందని, యుద్ధాల కంటే శాంతి దిశగా అడుగులు పడాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ ఘర్షణలు చెలరేగడం "అంగీకారయోగ్యం కాదని" హెచ్చరించారు. మధ్యప్రాచ్య శాంతి కోసం తాను ప్రతిపాదించిన నాలుగు అంశాల ప్రణాళిక ద్వారా అంతర్జాతీయ సమ్మతి పెంపొందించి ఉద్రిక్తతలు తగ్గించాలనే లక్ష్యమని జిన్‌పింగ్ తెలిపారు. ట్రంప్, పుతిన్ వంటి ప్రపంచ నేతలతో వరుస భేటీల ద్వారా చైనా ప్రపంచ దౌత్యరంగంలో తన ప్రాధాన్యతను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆటలో విషాదం.. కారులో చిక్కుకుని ఇద్దరు చిన్నారుల మృతి

**ఉక్కిరిబిక్కిరై అక్కాచెల్లెళ్ల దుర్మరణం**

**బలగం టీవీ, అల్వార్**

రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కారులో చిక్కుకున్న ఇద్దరు చిన్నారి అక్కాచెల్లెళ్లు ఊపిరాడక మృతి చెందారు. ఈ ఘటన వైశాలీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖుదాన్‌పురి గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. టీనా (8), లక్ష్మీ (5) అనే చిన్నారులు ఇంటి సమీపంలో ఆడుకుంటూ దగ్గరలో ఉన్న ఓ కార్ సర్వీస్ సెంటర్ వద్ద నిలిపి ఉంచిన కారులోకి వెళ్లారు. ఆ సమయంలో కార్ డోర్లు లాక్ కావడంతో చిన్నారులు అందులోనే చిక్కుకుపోయారు. బయటకు రాలేకపోవడంతో ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నారు. చిన్నారులు చాలా సేపటికీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు వెతకడం ప్రారంభించారు. అనంతరం కారులో అపస్మారక స్థితిలో ఉన్న వారిని గుర్తించి బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గురుదత్ సైనీ తెలిపారు. మృతదేహాలను జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. చిన్నారుల తండ్రి రమేష్ మాట్లాడుతూ.. నాలుగేళ్ల క్రితమే తన భార్య మరణించిందని, ఇద్దరు కుమార్తెలే తనకు ఆధారమని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గంగమాంబ జాతరలో పాల్గొన్న చంద్రబాబు

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులు**

**బలగం టీవీ, చిత్తూరు**

చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



# నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

**భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్**

**తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి**

**హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా**

**విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం**

**బలగం టీవీ, హైదరాబాద్**



సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

# ముంబైపై కేకేఆర్ ఘన విజయం

## కోల్‌కతా ప్లేఆఫ్స్ ఆశలు సజీవం




బలగం టీవి, కోల్‌కతా

ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్లేఆఫ్స్ రేసు మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 4 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్ సమష్టిగా రాణించి ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ విజయంతో కోల్‌కతా ఖాతాలో 13 పాయింట్లు చేరాయి.

టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, ముంబై ఇండియన్స్‌కు ఆరంభంలోనే భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. కేవలం 41 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ర్యాన్ రికెల్టన్ (6), రోహిత్ శర్మ (15), నమన్ ధీర్ (0), సూర్యకుమార్ యాదవ్ (15) నిరాశపరిచారు.ఆ తర్వాత హార్దిక్ పాండ్యా (26), తిలక్ వర్మ (20) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. విల్ జాక్స్ (14) రనౌట్ అయ్యాడు. చివర్లో కార్బిన్ బాష్ 18 బంతుల్లో 32 పరుగులతో మెరిపించడంతో ముంబై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. కేకేఆర్ బౌలర్లలో సౌరభ్ దూబె, కార్తీక్ త్యాగి, కెమరూన్ గ్రీన్ తలో రెండు వికెట్లు తీశారు. సునీల్ నరైన్ నాలుగు ఓవర్లలో కేవలం 13 పరుగులు మాత్రమే ఇచ్చి కీలక వికెట్ సాధించాడు.

148 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాకు కూడా ప్రారంభంలోనే షాక్ తగిలింది. ఫిన్ అలెన్ (8), అజింక్యా రహానే (21), కెమరూన్ గ్రీన్ త్వరగా ఔటవడంతో జట్టు ఒత్తిడిలో పడింది. అయితే మనీష్ పాండే (45), రోవ్‌మన్ పావెల్ (40) కీలక భాగస్వామ్యంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. చివర్లో అనుకుల్ రాయ్, రింకూ సింగ్ ప్రశాంతంగా ఆడి మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేకేఆర్‌కు విజయాన్ని అందించారు. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత క్లిష్టంగా మారాయి.

# వైభవ్ పలు రికార్డులు నమోదు

బలగం టీవి, హైదరాబాద్




రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్?తో ట్రెండింగ్?లోకి వచ్చాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్?లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్?లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్?లో ఐపీఎల్?లో సింగిల్ ఎడిషన్?లో 50 సిక్స్?లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్?లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్?లో రెండో సీజన్?లోనే ఈ అరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్?లో వైభవ్ తాజా మ్యాచ్?తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్?ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్?లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్?లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్?గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళ్లు. ఈ సీజన్?లో వైభవ్ క్రీజులోవచ్చుడంటే చాలు ఫోర్లు, సిక్సలతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్?తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్?కతా నైట్?రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్? పేరిట ఉండేది. ఈ లిస్ట్?లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్?తో ఉన్నారు 13 మ్యాచ్?ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్?లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్? 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా వైభవ్ టాప్?లో కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ ప్రస్తుతం అతడి దగ్గరే ఉంది.అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేయకముందే ఐపీఎల్?లో అత్యధిక పరుగులు బాదిన మూడో అన్?క్యాప్డ్? బ్యాటర్?గా వైభవ్ కొనసాగుతున్నాడు. ఈ ఇన్నింగ్స్?తో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (573 రన్స్, 2024లో)?ను అధిగమించాడు. కాగా ఈ లిస్ట్?లో రాజస్థాన్ యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ టాప్?లో ఉన్నాడు. అతడు 2023లో రాజస్థాన్ తరపున 625 పరుగులు చేశాడు. జైస్వాల్ తర్వాత రెండో స్థానంలో షాన్ మార్ష్ ఉన్నాడు. మార్ష్ 2018లో పంజాబ్ కింగ్స్ తరపున 616 పరుగులు సాధించాడు. అయితే రాజస్థాన్ ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే ప్లేఆఫ్స్?కు క్వాలిఫై అయితే అక్కడా ఇంకో రెండు, మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఈ జైస్వాల్ రికార్డు ఈ సీజన్?లోనే బ్రేక్ అయినా ఆశ్చర్యం లేదు!

# కోహ్లీని చూసి నేర్చుకోండి....

**ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్**

బలగం టీవి, హైదరాబాద్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లు సోషల్ మీడియా యాక్టివిటీస్ కంటే కూడా ఆన్-ఫీల్డ్ పర్ఫార్మెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆటగాళ్లు రీల్స్ చేయడం, బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తయారు చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా క్రికెట్ పైనే పూర్తిగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆధునిక క్రీడల్లో సోషల్ మీడియా అనేది ఒక ముఖ్యమైన భాగంగా మారినప్పటికీ, ఐపీఎల్ లాంటి పెద్ద టోర్నమెంట్లలో అది ఆటగాళ్లకు ఒక డిస్ట్రాక్షన్‌గా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ధుమాల్ నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆటగాళ్ల ప్రవర్తనపై కొన్ని కీలక మార్గదర్శకాలను పంచుకున్నారు. తాజాగా ఒక వార్తా సంస్థతో మాట్లాడిన ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఈ సందర్భంగా ఒక పర్ఫెక్ట్ ఉదాహరణగా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆయన మైదానంలో ఉన్నప్పుడు కేవలం ఆటపైనే వంద శాతం ఫోకస్ పెడతారని గుర్తు చేశారు. కోహ్లీ తన అద్భుతమైన ప్రదర్శనల ద్వారానే ఎప్పుడూ రిజల్ట్స్ సాధించాడని, సోషల్ మీడియా రీల్స్ ద్వారా కాదని ఆయన స్పష్టం చేశారు. క్రికెటర్లు రీల్స్ లాంటి వర్చువల్ విషయాల కంటే రియాలిటీ పైనే ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. టోర్నమెంట్ జరుగుతున్నంత కాలం ఆటగాళ్లు ఇలాంటి రీల్స్ చేయడానికి దూరంగా ఉండటమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ లో క్రికెటర్ల సోషల్ మీడియా యాక్టివిటీస్ పై తీవ్రమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఛైర్మన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తోటి ఆటగాళ్లతో చేసిన బిహైండ్ ది సీన్స్ వ్లాగింగ్ కంటెంట్ పై బీసీసీఐ ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ తీసిన ఒక ట్రావెల్ వ్లాగ్ లో సహచర ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తీవ్ర వివాదానికి దారితీసిన ఆ క్లిప్‌ను ఆ తర్వాత ఒరిజినల్ వీడియో నుండి ఎడిట్ చేసి తొలగించారు. మరో ఘటనలో స్నాప్‌చాట్ లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో తిలక్ వర్మను ఉద్దేశించి అర్ష్‌దీప్ చేసిన కొన్ని కామెంట్లు కూడా నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. వరుస సోషల్ మీడియా వివాదాలు ఐపీఎల్ సీజన్ లో ఆటగాళ్ల ఆన్‌లైన్ ప్రవర్తనపై మళ్లీ అందరి దృష్టి పడేలా చేశాయి. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి ఈ నెల ప్రారంభంలోనే బీసీసీఐ అన్ని 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కొత్త ఆపరేషనల్, సెక్యూరిటీ గైడ్‌లైన్స్‌ను పంపించింది. ఈ అడ్వైజరీలో ఆటగాళ్ల సోషల్ మీడియా ప్రవర్తన, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్, హోటళ్లు అలాగే విమాన ప్రయాణాల్లో స్మోకింగ్ మరియు వేపింగ్ లపై ఉన్న నిషేధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్ల క్రమశిక్షణను కాపాడటానికి ఫ్రాంచైజీలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బోర్డు సూచించింది. ఇకనైనా ప్లేయర్స్ సోషల్ మీడియాను పక్కన పెట్టి కేవలం క్రికెట్ పైనే దృష్టి పెడతారని యాజమాన్యం భావిస్తోంది.




# లఖ్‌నవూ బౌలర్‌పై సునీల్ గావస్కర్ విమర్శలు!

బలగం టీవి, హైదరాబాద్

గతమ్యాచ్‌లో నోట్ సెలబ్రేషన్స్?తో అందరి దృష్టిని ఆకర్షించిన లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ సింగ్ తాజాగా రాజస్థాన్ రాయల్స్?పై తేలిపోయాడు. ఈ మ్యాచ్?లో మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ పడగొట్టి 57 పరుగులు ఇచ్చాడు. దీంతో అతడిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ విమర్శలు చేశాడు. ఆ చీటీ ఇప్పుడు ఎక్కడికి పోయిందంటూ ఫైర్ అయ్యాడు. అయితే ఆకాశ్ ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్?తో మ్యాచ్?లో అదరగొట్టాడు. 3 వికెట్లు తీసి లఖ్?నవూ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో తొలి వికెట్ పడగొట్టిన తర్వాత జేబులో నుంచి చీటీ తీసి కెమెరాకు చూపించాడు. ఇలా నోట్ సంబరాలతో వైరల్ అయ్యాడు. ఇక తాజా మ్యాచ్?లోనూ ఫ్యాన్స్ అలాంటి ప్రదర్శనే ఆశించారు. కానీ, ఇక్కడ ఆకాశ్ బౌలింగ్ తేలిపోయింది. దారాళంగా పరుగులు ఇచ్చాడు. దీంతో కామెంటరీ బాక్స్?లో ఉన్న గావస్కర్ ఆకాశ్?పై విమర్శలు చేశాడు. 'ఇప్పుడు ఆ 'చిట్ (చీటీ) ఎక్కడ ఉంది?' ఆ చిట్ జేబులోనే ఉంది కదా? అని నేను అడుగుతున్నాను. ఒక ఓవర్‌లో ఆరు బంతులు ఉంటాయి. అందులో బహుశా ఒక్క బంతికి మాత్రమే వికెట్ దొరకవచ్చు. అతడు వేస్తున్న మిగిలిన ఐదు బంతులను బ్యాటర్లు బౌండరీలకు తరలిస్తున్నారు. అలా 17 బంతుల్లో ఆకాశ్ 48 పరుగులు సమర్పించుకున్నాడు" అని గావస్కర్ అన్నాడు. ఐపీఎల్?లో యువ క్రికెటర్లు నోట్ సంబరాలు చేసుకోవడంపై మాజీలు స్పందించారు. ఇది క్రికెట్?లో ట్రెండ్ కాదని, ఆ చిటీలను బయట పడేయండి అంటూ సౌతాఫ్రికా మాజీ డెల్ స్టెయిన్ రీసెంట్?గా ఎక్స్?లో పోస్టు చేశాడు. 'ఆ కాగితాలను (చీటీలను) పక్కన పడేసే సమయం వచ్చింది. ఆ సెలబ్రేషన్ ఇప్పుడు ట్రెండింగ్‌లో లేదు. క్రికెట్?లో అది ట్రెండింగ్ కూడా కాదు' అని స్టెయిన్ పోస్ట్?లో రాసుకొచ్చాడు.లఖ్?నవూ రీసెంట్?గా చెన్నైతో మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్?లో ఆకాశ్ సింగ్ 3 వికెట్లతో రాణించాడు. దీంతో అతడు మైదానంలో నోట్ సంబరాలు చేసుకున్నాడు. అంటే తన జేబులో నుంచి చీటీ తీసి కెమెరాకు చూపించాడు. తాజా మ్యాచ్?లో విఫలం అవ్వడంతో గావస్కర్ విమర్శించాడు. అయితే ఇటీవల కాలంలో ఐపీఎల్?లో యంగ్ ప్లేయర్లు నోట్ సంబరాలు చేసుకోవడం కామన్?గా మారింది. గతేడాది సన్?రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఈ రకమైన సంబరాలు చేసుకోగా, ఈ సీజన్?లో చెన్నై బ్యాటర్ ఉర్విల్ పటేల్, ముంబయి బౌలర్ రఘు శర్మ అదే ఫాలో అయ్యాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్ ఘన విజయం సాధించింది. జైపుర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. లఖ్?నవూ నిర్దేశించిన 221 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 38 బంతుల్లో), ధ్రువ్ జురెల్ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. లఖ్?నవూ బౌలర్లలో ఆకాశ్ సింగ్, మెహ్సిన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (96 పరుగులు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు.

# బంగ్లాదేశ్ చేతిలో పాకిస్తాన్ చిత్తు

బలగం టీవి, హైదరాబాద్



పాకిస్తాన్ కు వరుస పరాజయాల బెడద తప్పట్లేదు. బంగ్లాదేశ్ చేతిలో మరోసారి చిత్తు చిత్తుగా ఓడింది. సిల్హెట్ స్టేడియంలో బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్‌ను 0-2 తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్ చేతిలో వైట్ వాష్ కు గురైంది. ఈ మ్యాచ్‌లో 437 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక పాకిస్తాన్ 358 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది.. ఆతిథ్య జట్టుకు ఘన విజయాన్ని అందించింది.తొలి ఇన్నింగ్ లో బంగ్లాదేశ్ 278 పరుగులకు ఆలౌట్ అయింది. లిట్టన్ దాస్ సెంచరీతో కదం తొక్కాడు. 126 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లల్లో ఖుర్రం షెహజాద్- 4, మహ్మద్ అబ్బాస్- 3 వికెట్లతో చెలరేగారు. బౌలర్లు రాణించినా బ్యాటర్లు చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్ లో 232 పరుగులకే చాప చుట్టేసింది పాకిస్తాన్. బాబర్ ఆజమ్ చేసిన 68 పరుగులే టాప్ స్కోర్. లోయర్ ఆర్డర్ బ్యాటర్ సాజిద్ ఖాన్ 38 పరుగులతో ఆదుకోకపోతే మరింత అధ్వాన్నంగా మారేదా జట్టు పరిస్థితి.రెండో ఇన్నింగ్ లో కూడా తన దూకుడు కొనసాగించింది బంగ్లాదేశ్. ఈ ఇన్నింగ్ లో కూడా సెంచరీ నమోదైంది. ముష్ఫికుర్ రహీం 137 పరుగులు బాదాడు. అతనికి తోడుగా ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్- 52, లిట్టన్ దాస్ 69 పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. 390 వద్ద నిలిచింది. మొత్తంగా 437 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ ఇన్నింగ్ పడుతూ లేస్తూ సాగింది. జట్టు స్కోర్ 41 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్లిద్దరూ అవుట్ అయ్యారు. అజాన్ అవైస్- 21, అబ్దుల్లా ఫజల్- 6 పరుగులకు పెవిలియన్ చేరారు.ఆ తర్వాత కేప్టెన్ షాన్ మసూద్- 71, బాబర్ ఆజమ్- 47 పరుగులతో మూడో వికెట్ కు భారీ భాగస్వామ్యాన్ని అందించారు. వీరిద్దరూ అవుట్ అయ్యాక కూడా అదే పోరు కొనసాగింది. లోయర్ మిడిల్ ఆర్డర్ లో సల్మాన్ ఆఘా- 71, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 94 పరుగులతో గెలిపించే ప్రయత్నం చేశారు గానీ మిగిలిన బ్యాటర్ల నుంచి వారికి ఎటువంటి సహకారం అందలేదు. సవూద్ షకీల్- 6, సాజిద్ ఖాన్- 28 పరుగులు చేయగా.. హసన్ అలీ, ఖుర్రం షెహజాద్ డకౌట్ అయ్యారు. దీంతో 358 పరుగుల వద్ద పాకిస్తాన్ ఇన్నింగ్ చతికిలపడింది. బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లాం.. పాకిస్తాన్ బ్యాటింగ్ ఆర్డర్ నడ్డి విరిచాడు. ఆరు వికెట్లు పడగొట్టి ఆ జట్టు పతనాన్ని శాసించాడు. నహీద్ రానా- 2 వికెట్లు తీసుకోగా.. షోరిఫుల్ ఇస్లాం, మెహదీ హసన్ మిరాజ్ ఒక్కో వికెట్ నేల కూల్చారు.

# విరాట్ కోహ్లీ సంపాదన ఎంతో తెలుసా?

బలగం టీవి, హైదరాబాద్




ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెట్ క్రీడా పండుగ ఇండియన్ ప్రీమియర్ లీగ్. 2008లో ప్రారంభమైన ఈ క్యాష్ రిచ్ లీగ్, ప్రస్తుతం 19వ సీజన్‌ను (ఐపీఎల్ 2026) విజయవంతంగా జరుపుకుంటోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఐపీఎల్ ద్వారా అత్యధిక పారితోషికం అందుకున్న ఆటగాడిగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, 'రన్ మెషీన్' విరాట్ కోహ్లీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. 'ఫ్యానాటిక్ స్పోర్ట్స్', 'హురున్' సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. కోహ్లీ తన ఐపీఎల్ కెరీర్‌లో కేవలం ఫ్రాంచైజీ పారితోషికం రూపంలోనే ఏకంగా రూ.230.2 కోట్లు ఆర్జించాడు.2008లో కేవలం 19 ఏళ్ల వయసులో అండర్-19 వరల్డ్ కప్ గెలిచి వచ్చిన కోహ్లీని ఆర్‌సీబీ తొలి వేలంలో కేవలం రూ.12 లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఫ్రాంచైజీకి ఆడుతూ, అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఆటగాడిగా కోహ్లీ ఎదిగిన తీరు అద్భుతం. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ మొత్తం ఐపీఎల్ సంపాదన రూ.230.2 కోట్లుగా లెక్క తేలింది. అయితే ఈ డబ్బు ఆయన కేవలం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ ద్వారానే సంపాదించడం విశేషం. ఐపీఎల్‌లో అత్యధికంగా సంపాదించిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ తర్వాత భారత సీనియర్ ఆటగాళ్లే ఆధిపత్యం చలాయిస్తున్నారు.ఈ నివేదిక కేవలం ఆటగాళ్ల సంపాదననే కాదు, ఐపీఎల్ జట్ల మార్కెట్ విలువను కూడా వెల్లడించింది. ప్రస్తుతం ఐపీఎల్‌లోని 10 ఫ్రాంచైజీల మొత్తం బ్రాండ్ విలువ అక్షరాలా రూ.1.63 లక్షల కోట్లకు చేరుకుంది.

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి

బలగం టీవి, హైదరాబాద్

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్గానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం.సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్ తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు.మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.

# రిషభ్ పంత్ నోట బూతు మాటలు..!

బలగం టీవి, హైదరాబాద్

ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ మరో ఓటమిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు 13 మ్యాచ్‌లలో తొమ్మిదింటిలో పరాజయం పాలైంది. దీంతో ప్లేఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోందీ జట్టు. ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అది లాంఛనప్రాయమే. గెలిచినా, ఓడినా పెద్దగా తేడా ఉండదు. ప్లేఆఫ్స్ కు ఏ రకంగానూ దోహదపడదు. రాజస్థాన్ రాయల్స్ పై భారీ స్కోర్ చేసినప్పటికీ.. జట్టు ఓడిపోవడం కేప్టెన్ రిషభ్ పంత్ కు మింగుడు పడట్లేదు. తీవ్ర అసహనానికి గురయ్యాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సందర్భంగా మాట తూలాడు. బూతు మాట మాట్లాడు.

అలాగే తమ జట్టు మిగిలిన వాటి కంటే కూడా నిజంగా గొప్ప జట్టు అని ధీమా వ్యక్తం చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న చివరి మ్యాచ్‌పై గురించి అడిగినప్పుడు పాజిటివ్ గా బదులిచ్చాడు పంత్. "మా ప్రస్తుత పరిస్థితి ఎలా ఉన్నా, ఒక జట్టుగా మేము గర్వపడుతున్నాం. మాకున్న టీమ్ ఎలాంటిదో మాకు తెలుసు, మేము కచ్చితంగా గెలవగలమని నమ్ముతున్నాం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ మాకు పూర్తి ఆత్మవిశ్వాసం ఉంది. మాకు అనుకూలంగా జరగలేదని అందరికీ తెలుసు, కానీ అది మాది నిజంగా గొప్ప జట్టు అనే నిజాన్ని మార్చదు" అని పంత్ స్పష్టం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రధాన సమస్య బ్యాటింగే. జట్టు సారథి పంత్ వ్యక్తిగతంగా పేలవమైన సీజన్‌ను ఎదుర్కొన్నాడు. అతను 12 ఇన్నింగ్స్‌లలో ఏడు సార్లు 20 లేదా అంతకంటే తక్కువ స్కోర్లకే పరిమితమయ్యాడు. నికోలస్ పూరన్ వంటి హిట్టర్లు కూడా ఫామ్ కోల్పోయారు. ఇటీవల ఒక సెంచరీ చేసి, రాజస్థాన్ రాయల్స్ పై 96 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న మిచెల్ మార్ష్ కూడా ఈ ఐపీఎల్ ప్రారంభంలో మందకొడిగానే ఆడాడు. బ్యాటింగ్ వైఫల్యాన్ని జట్టు డైరెక్టర్ టామ్ మూడీ స్వయంగా అంగీకరించాడు. మిడిల్ ఆర్డర్ సరిగా రాణించకపోవడం వల్లే పాయింట్ల పట్టికలో అట్టడుగు భాగంలో కొనసాగుతున్నామని పేర్కొన్నాడు. జట్టు బ్యాటింగ్ వైఫల్యం మొత్తం ప్రదర్శనపై గణనీయమైన ప్రభావం చూపిందని చెప్పాడు.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఫర్వాలేదనిపించినా, బౌలర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. వైభవ్ సూర్యవంశీ 38 బంతుల్లో 93 పరుగులు, యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి లక్నో బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. 39 బంతుల్లోనే 221 పరుగుల లక్ష్యంలో 75 పరుగులు చేయడంతో రాజస్థాన్ ఓపెనర్లు విజయం దిశగా సాగారు. ఎడమచేతి స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌ను బౌలింగ్ కు దించకపోవడాన్ని పంత్ సమర్థించుకున్నాడు. అది వ్యూహాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించాడు. "ఎడమచేతి బ్యాటర్లు ఎక్కువసేపు బ్యాటింగ్ చేస్తున్నారు. అటువంటి సమయంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ప్రవేశపెట్టడం నాకు ఇష్టం లేదు, ఎందుకంటే దిగ్వేష్ రాఠీ (4-0-38-0) తుది జట్టులో ఉన్నాడు. రాఠీ జట్టులో ఉన్నప్పుడు షబ్బీ రిస్క్ ఎందుకు తీసుకోవాలి?" అని పేర్కొన్నాడు.

# ఐపీఎల్ కోసం స్వదేశాన్ని ఛీకొట్టిన మొహమ్మద్ అమీర్

బలగం టీవి, హైదరాబాద్




భారతదేశంలో నిర్వహించే ఐపీఎల్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లపై దశాబ్దాలుగా నిషేధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే, మొహమ్మద్ అమీర్ తాజాగా బ్రిటీష్ పాస్‌పోర్ట్ సాధించి, అధికారికంగా బ్రిటన్ పౌరసత్వాన్ని పొందాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం పాకిస్థాన్ పాస్‌పోర్ట్ కలిగిన ఆటగాళ్లపై మాత్రమే నిషేధం ఉంది కానీ, పాక్‌లో జన్మించిన వారిపై కాదు. అమీర్ ఇప్పుడు బ్రిటీష్ పౌరుడిగా ఐపీఎల్ వేలంలో తన పేరును నమోదు చేసుకోవడానికి చట్టపరంగా పూర్తి అర్హత సాధించాడు. గతంలో పాక్ మాజీ ఆల్‌రౌండర్ అజహర్ మహమూద్ కూడా ఇదే విధంగా బ్రిటన్ పౌరసత్వంతో కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత భారత ప్రభుత్వం, బీసీసీఐ కలిసి పాక్ ఆటగాళ్లను ఐపీఎల్‌కు దూరం పెట్టాయి. దీనికి తోడు 2010లో ఇంగ్లాండ్ పర్యటనలో మొహమ్మద్ అమీర్ స్పాట్ ఫిక్సింగ్ వివాదంలో చిక్కుకుని ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిషేధానికి గురయ్యాడు. ఆ తర్వాత పునరాగమనం చేసి పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో రాణించినప్పటికీ, పాక్ పాస్‌పోర్ట్ కారణంగా అతడికి భారత్‌లో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ప్రస్తుతం ఐసీసీ విధించిన పాత నిషేధాలన్నీ ముగిసిపోవడం, చేతిలో బ్రిటీష్ పాస్‌పోర్ట్ ఉండటంతో చట్టపరమైన అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. బ్రిటన్ కోటాలో మొహమ్మద్ అమీర్ రాబోయే 2027 ఐపీఎల్ వేలంలో తన పేరును నమోదు చేసుకునే అవకాశం ఉంది. ట్వంటీ-20 క్రికెట్‌లో అతడికి ఉన్న అద్భుతమైన రికార్డు, అనుభవం దృష్ట్యా ఏ జట్టుకైనా అతడు కీలక బౌలర్‌గా మారగలడు. అయితే, చట్టపరంగా అర్హత సాధించినప్పటికీ, వేలంలో ఏ ఫ్రాంచైజీ అయినా అతడి కోసం బిడ్ వేస్తుందా లేదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. కాగితాల పరంగా, నిబంధనల పరంగా అమీర్‌కు లైన్ క్లియర్ అయినప్పటికీ, అతడు ఐపీఎల్ మైదానంలో అడుగుపెట్టడం అంత సులువు కాదు. ఎందుకంటే ఐపీఎల్ కేవలం ఒక క్రీడా టోర్నమెంట్ మాత్రమే కాదు, దీని వెనుక కోట్ల మంది భారతీయుల సెంటి మెంట్ దాగి ఉంది. ముఖ్యంగా ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో దేశంలో పాక్ పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాభిప్రాయాన్ని, దేశ భద్రతను గౌరవించే బీసీసీఐ, కేంద్ర ప్రభుత్వం.. పాక్ మూలాలున్న ఆటగాడిని లీగ్‌లోకి అనుమతించే విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తాయి. మొహమ్మద్ అమీర్ బ్రిటన్ పౌరసత్వం పొందడం ద్వారా ఐపీఎల్ తలుపులు తట్టినట్లయింది. కానీ, భారత్-పాక్ మధ్య ఉన్న రాజకీయ, దౌత్యపరమైన ఉద్రిక్తతలు, కార్పొరేట్ ఫ్రాంచైజీల భయాల మధ్య అమీర్ ఐపీఎల్ కల నెరవేరుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి. కేవలం నిబంధనలు మారినంత మాత్రాన, మైదానంలో పరిస్థితులు మారవని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

# డ్రాగన్‌లో ఎన్టీఆర్ పేరు..లూగర్



అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. అయితే ఈ గ్లింప్స్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన అంశం ఎంటంటే.. ఎన్టీఆర్ క్యారెక్టర్ పేరు 'లూగర్'. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో హీరోల పేర్లను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తాడన్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ లో 'రాకీ', సలార్ లో 'దేవా' అలాగే ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రకు 'లూగర్' అనే వెరైటీ పేరు పెట్టడం వెనుక ఒక బలమైన కారణం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై చిత్రబృందం స్పందించకపోగా.. 'లూగర్' అనే పదానికి గూగుల్, వీకిపిడియాలో ఒక అర్థం కనిపిస్తుంది. అది ఏంటి అనేది చూసుకుంటే. 'లూగర్' అనేది ఒక క్లాసిక్ జర్మన్ పిస్టల్ (తుపాకీ) పేరు అని తెలుస్తుంది. వరల్డ్ వార్ సమయంలో జర్మనీ సైన్యం ఉపయోగించిన ఈ లూగర్ పిస్టల్.. అత్యంత ఖచ్చితమైన లక్ష్యానికి, ప్రాణాంతకమైన వేగానికి, క్రూరత్వానికి మారుపేరని సమాచారం. సినిమాలో ఎన్టీఆర్ పాత్ర కేవలం ఒక సాధారణ మనిషిలా కాకుండా, ఒక లోడెడ్ గన్‌లా.. శత్రువులను వేటాడే ఒక ప్రాణాంతక ఆయుధంలా ఉండబోతోంది. అందుకే ప్రశాంత్ నీల్ ఈ పేరును ఎంచుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ'కి చెందిన 'అసాసిన్-ఇన్-చీఫ్' ప్రధాన షార్ప్ షూటర్గా కనిపిస్తున్నారు. 1967 కాలానికి చెందిన అంతర్జాతీయ ఓపియం (నల్లమందు) వ్యాపారం, స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్ళిన తర్వాత ఓపియం వ్యాపారం 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ', 'గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ'లుగా విడిపోతుంది. ఈ క్రమంలో జరిగే రక్తపాతం, మాఫియా యుద్ధాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత నటిస్తుండగా.. నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్' పాత్రలో బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం జూన్ 11, 2027 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# తారక్‌కు అభినందనల వెల్లువ



మే20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఇప్పటికే ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ.. ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' గ్లింప్స్‌తో ఫుల్ ట్రీట్ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబోలో రానున్న 'గాడ్ ఆఫ్ వార్'గా ప్రచారంలో ఉన్న సినిమాకు సంబంధించి నాగవంశీ అప్‌డేట్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ సెట్‌లో కలుద్దామంటూ ఆయన విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక అభిమానులు, సెలబ్రిటీలు తారక్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫొటోలు పంచుకుంటున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ఒక గొప్ప వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. కానీ మీరు దానిని ఎంతో గౌరవంతో, వినయంతో, అసాధారణమైన ప్రతిభతో ముందుకు తీసుకెళ్తున్నారు. మీ వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెప్పడానికి అదే నిదర్శనం. 'డ్రాగన్' గ్లింప్స్ అద్భుతమైన మాస్ విందులా ఉంది. మీరు ఇలాగే కోట్ల మంది హృదయాల్లో ఉంటూ బాక్సాఫీస్‌ను ఒక నిజమైన బాద్‌షాగా ఏలాలని కోరుకుంటున్నాన అంటూ శ్రీను వైట్ల పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే డియర్ తారక్. హద్దులు దాటి కీర్తిని సొంతం చేసుకున్న ఓ శక్తి ఇప్పుడు మరో గొప్ప ప్రపంచంతో మీ ముందుకు వస్తోంది. డ్రాగన్ గ్లింప్స్ అదిరిపోయింది అంటూ గోపీచంద్ మలినేని శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన వ్యక్తి. నేను అభిమానించే నా హీరో ఎన్టీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. లవ్ యూ కన్నా.. అంటూ నటి ఖుష్బూ విషెష్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే తారక్. నువ్వు ఆనందంగా ఉండాలని ఎన్నో మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. డ్రాగన్ గ్లింప్స్ అద్భుతంగా ఉంది అంటూ నారా రోహిత్ ఆనందం పంచుకున్నారు. పవర్‌హౌస్, నా రావణ.. తారక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. 'డ్రాగన్' గ్లింప్స్ చాలా బాగుంది. మీ డ్యాషింగ్ లుక్ నాకు బాగా నచ్చింది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందని బాబీ శుభాకాంక్షలు తెలిపారు.




# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్




## సోషల్ మీడియాలో షేక్

దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక్ బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాక్‌డ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక్, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్ లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్ వర్తీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక్ బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది.

# దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం




బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చుని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

# బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్



'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బ్జడెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.